03.09.2005

**ఆర్‌బిఐ/2005-06/153**

**ఆర్‌పిసిడి.పిఎల్ఎన్ఎఫ్ఎస్.బిసి.నెం.39/06.02.31/2005-06**

**అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల**

ఛైర్మన్/మేనేజింగ్ డైరెక్టర్‌లకు

ఆర్యా,

**ఎస్ఎమ్ఇ ఖాతాలను ఒకేసారి పరిష్కరించే పథకానికి మార్గదర్శకాలు**

19.8.2005 నాటి సర్క్యులర్ ఆర్‌పిసిడి.పిఎల్ఎన్ఎఫ్ఎస్.బి.సి.నెం.31/06.02.31/2005-06 పేరా-8 గమనించండి. ప్రభుత్వరంగ బ్యాంకులో రూ. 10 కోట్లకు లోబడి నిరర్థక ఆస్తులను (ఎన్‌పిఎలను) రాబట్టేందుకు ఒకేసారి పరిష్కరించే పథకం అమలును వివరించాం. ఇవి సులభంగా సుదీర్ఘంగా ఉన్న ఎన్‌పిఎలను ఒకేసారి నిష్పక్షపాతంగా, నిర్ణయాత్మకంగా పరిష్కరిస్తాయి. అన్ని ప్రభుత్వరంగ బ్యాంకులు ఒకే పద్ధతిలో ఈ మార్గదర్శక సూత్రాలను అమలు చేయాలి.

2. బుద్ధిపూర్వకంగా ఎగ్గొట్టి, మోసంచేసే కుట్రచేసేవారికి ఈ మార్గదర్శకాలు వర్తించవు. బ్యాంకులు అటువంటి కేసులను కనిపెట్టి తక్షణం చర్య తీసుకోవాలి. ఎస్ఎమ్ఇ రంగంలోఎన్‌పిఎలకు సంబంధించి బకాయిలను ప్రభుత్వ రంగ బ్యాంకులు ఒకేసారి పరిష్కరించే మార్గదర్శకాలను దిగువ సూచించాము.

**(A)10 కోట్ల రూ. దాకా సుదీర్ఘ ఎన్‌పిఎల ఒకేసారి పరిష్కారానికి మార్గదర్శకాలు.**

**(i) కవరేజీ:**

ఎ) 31.3.2004 నాటికి సందేహాస్పదంగా లేదా నష్టాలలో ఉండి 10 కోట్ల లేదా అంతలోపు బకాయిగావున్న ఎస్ఎమ్ఇ రంగంలోని అన్ని ఎన్‌పిఎలకు ఈ సవరించిన మార్గదర్శక సూత్రాలు వర్తిస్తాయి.

బి) రూ. 10 కోట్లు అంతలోపు బకాయి ఉండి, 31.3.2004 నాటికి సబ్ స్టాండర్డ్‌గా వర్గీకరించబడి, ఆ తరువాత సందేహాస్పదంగా లేదా నష్టంలో ఉండిన ఎన్‌పిఎలకు కూడా ఈ మార్గదర్శకాలు వర్తిస్తాయి.

సి) సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం చర్య చేపట్టిన కేసులు మరియు కోర్టులు/డిఆర్‌టిలు/బిఐఎఫ్ఆర్ వద్ద పెండింగ్‌లో ఉన్న కేసుల విషయంలో ఈ

మార్గదర్శకాలు వర్తిస్తాయి. అయితే కోర్టులు/డిఆర్‌టిలు/బిఐఎఫ్‌ఆర్ ల నుండి కన్సెంట్ డిక్రీ పొంది ఉండాలి.

డి) బుద్ధిపూర్వకంగా ఎగ్గొట్టేవారికి మోసం, కుట్ర చేసేవారికి ఇవి వర్తించవు.

ఇ) రుణగ్రస్తుల నుంచి దరఖాస్తులను అందుకొనే ఆఖరు తేది 31.3.2006. సవరించిన మార్గదర్శకాల ప్రకారం ఈ దరఖాస్తులపై 30.06.2006 లోపు చర్య తీసుకోవాలి.

**(ii) పరిష్కార సూత్రం-రాశి:**

**31.03.2004 నాటికి సందేహాస్పద లేదా నష్టంగా వర్గీకరించబడిన ఎన్‌పిఎలు**

**ఎ)** 31.03.2004 నాటికి ముందు రుణ ఖాతా సందేహాస్పద ఎన్‌పిఎ గా వర్గీకృతమైన తేదీన ఉన్న వంద శాతం బకాయి మొత్తానికి తగ్గకుండా, ఎన్‌పిఎల ఒకేసారి పరిష్కార పద్ధతికి సంబంధించిన సవరించిన మార్గదర్శకాల ప్రకారం వసూలు చేయాలి.

**31.03.2004 నాటికి** సబ్ స్టాండర్డ్‌గా వర్గీకృతమైన **ఎన్‌పిఎలు తరువాత సందేహాస్పదంగా మారిన ఎన్‌పిఎలు**

బి) 31.03.2004 నాటికి సబ్ స్టాండర్డ్‌గా వర్గీకృతమై తదనంతరం సందేహాస్పదం లేదా నష్టంగా వర్గీకరించబడిన ఎన్‌పిఎ ల విషయంలో, ఆవిధంగా వర్గీకృతమైన తేదీన రుణ ఖాతాలో ఉన్న వంద శాతం బకాయి మొత్తం ప్రైమ్ లెండింగ్ రేటు చొప్పున వడ్డీతో సహా 1.4.2004 నుండి చివరి చెల్లింపు జరిపేవరకు వసూలు చేస్తారు.

**(iii) చెల్లింపు:**

పై కేసులలో పరిష్కార మొత్తంగా నిర్ణయించిన రాశిని ఒకే పెద్ద మొత్తంగా చెల్లించమంటారు. అట్లా ఒక్కసారి చెల్లించలేని పక్షంలో మొట్టమొదట 25 శాతం కట్టమని మిగిలిన 75 శాతం ఏడాదిలోపున పరిష్కారం అయిన తేదీ నుంచి చివరి చెల్లింపు వరకు ప్రైమ్ లెండింగ్ రేటు వడ్డీ కలిపి వాయిదాలుగా వసూలు చేస్తారు.

**(iv) మంజూరు చేసే అధికారం:**

కాంపిటెంట్ అధికారులు ఎన్‌పిఎ ల ఒకేసారి పరిష్కారం మరియు తత్సంబంధిత రాయితీ లేదా పూర్తి రద్దు వగైరాలను నిర్ణయిస్తారు.

**(v) విచక్షణ లేకుండా చర్య చేపట్టడం:**

ఈ పథకం కింద అన్ని ఎన్‌పిఎ లకు ఒకేసారి పరిష్కారం కింద పై మార్గదర్శకాలను బ్యాంకులు అమలు చేస్తాయి. ఈ విషయంలో విచక్షణను పాటించరాదు. నెలకోసారి పరిష్కార వివరాలతో కలిపిన నివేదికను పై అధికారులకు మరియు కేంద్ర కార్యాలయానికి పంపాలి. 31.1.2006న అర్హత ఉన్న రుణగ్రస్తులు ఎన్‌పిఎల ఒకేసారి

పరిష్కారం కోసం ఈ మార్గదర్శకాలను వినియోగించుకోమని బ్యాంకులు విస్తృత ప్రచారం చేయాలి. తగినంత ప్రచారం ఈ మార్గదర్శకాలకు వివిధ మాధ్యమాల ద్వారా కల్పించాలి.

**(vi) మండలికి నివేదించడం:**

సంచాలక మండలికి (బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్) త్రైమాసికంగా సవరించిన మార్గదర్శకాల ప్రకారం సుదీర్ఘ ఎన్‌పిఎల ఒకేసారి పరిష్కారం విషయంలో ప్రగతి నివేదికను బ్యాంకులు దాఖలు చేయాలి. దాని ప్రతిని మాకు కూడా పంపాలి.

3. నియంత్రణ కార్యాలయాలకు, శాఖలకు తక్షణం అమలుకు పై మార్గ దర్శకాలను పంపాలి. వీటిని మీ బ్యాంకు వెబ్ సైట్లలోనూ ఉంచండి.

4. ఏ రుణగ్రస్తుడిపట్లనైనా పరిష్కార మార్గదర్శక సూత్రాల విచలనం కేవలం సంచాలక మండలి (బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్) చేయాలి.

5. అందినట్లు తెలపండి.

మీ విధేయుడు

**(జి. శ్రీనివాసన్)**

చీఫ్ జనరల్ మేనేజర్